# రాళ్లు

"అణోరణీయాన్ మహతో మహీయాన్" అన్నట్లు అణువు మొదలుగాగల సర్వ చరాచరాలలోనూ ఇమిడియున్న ఈశ్వరాంశ మానవునిలో మహత్తర పరిణామంపొంది పరిపక్వత చెందిన కారణంగా నారాయణునితర్వాత అంతటి వాడు నరుడే అని మనము గొప్పగా అనుకొంటాం. అయితే, "నెమరువేయడం" అన్న గుణం మనలో ఇంకా నిలిచియుండడంవల్ల మనలోని ఆ పరిపక్వతతోబాటు పశుప్రకృతిన్నీ వుందనే ఊహించవచ్చు. ఈ రీతిగా మన పుట్టుపూర్వోత్తరాలను గురించిన వివరాలను గూర్చి "నెమరువేసు" కుంటూ వెనకకు వెళ్ళితే మనలోని "నారసింహ"లలో "సింహం" అనే జంతు లక్షణంతో సహా "నార" అనే వృక్ష లక్షణం కూడా మిళితమైయున్నదనే విషయం గోచరిస్తుంది. అంతేకాక, అచేతనమైన రాతికీ మనకూ మధ్య పరిణామవాద రీత్యా ఎన్నో అంతరాలు గతించినా ఆ తత్వంమాత్రం మనలో శిలా శాశ్వతంగా ఇంకా నిలిచి వుండడం విశదమవుతుంది.

ఆ రాయి తాలూకు గట్టితనమే మనలో ఇంకా మూర్తీభవించి యుండడానికి తక్కువని సాక్ష్యం మనమందరం "గట్టి" వారము కావడమే. మనలో కొందరివి సహజంగా రాతిగుండెలు. వీరిని గురించే వేమన "పరగ రాతిగుండు పగలగొట్టగవచ్చు-కొండలన్నియు పిండికొట్టవచ్చు. కఠినచిత్తు మనసు కరిగింపగారాదు" అన్నాడు. మరి కొందరు పరిస్థితులు తారుమారుకాగా "గుండెరాయిచేసుకొని, బండకట్టుకొని" బావిలో దిగుతారు. కండపుష్టికలిగి జవసత్వాలతో జవాకాలాగా వుండేవారిని అరవంలో "కల్లు పిళ్ళెయార్" (రాతి విఘ్నేశ్వరుడు) లాగా వున్నాడంటారు. ఇతరుల బ్రతుకుల్లో "బండవేయడం" కొందరికి వృత్తి. దీనినే తమిళంలో "తలైలే కల్లు పోడరదు" (నెత్తిన రాయి వేయడం) అంటారు. "చలిపెందిరమీద రాళ్ళురువ్వే"టంతటి పరోపకారపారీణులు కొందరు. ఇతరులమెడకు "గుదిబండ"గా తయారై కష్టపెట్టే అవాంఛనీయవ్యక్తులున్నా మనలో లేకపోలేదు. "నీనెత్తిన బండపడా!" అనేది ఒక సామాన్యమైన తిట్టు. కార్యసాధకులకు కొందరు వ్యక్తులు "బెల్లంకొట్టిన రాయి" వలె దేనికీ పలకరు, ఉలకరు, కదలరు, మెదలరు. కొందరు వ్యక్తులు ఇతరులమీద "రాళ్ళురువ్వడం" పరిపాటి. కోపం వస్తే కూడా కొందరు రాళ్ళతో కొట్టుకుంటారు. ఈ తత్వం మానవులలోనే కాదు; దేవతల విషయంలో కూడా కనిపిస్తుంది. కృష్ణుడిమీద కోపంవస్తే దేవేంద్రుడు "వానిరిగా రాళ్ళవానవడి" కురియించినాడు. అందుకు సవాలుగా గోపాలకృష్ణయ్య గోవర్ధనగిరిని పెకలించి గొడుగుగాపట్టి గోపగోపీ జనాన్ని రక్షించినాడు. నాతినే రాతిని జేసింది మునిశాపం. ఆ రాతిని నాతిగామార్చింది రామపాదరజం. ఆదర్శ పురుషులు సామాన్యజనాన్ని "నూదంటురాయివలె" ఆకర్షిస్తారు. ఏ పనైనా గుట్టుగా జరిగి పైకి ఏ విషయమూ పొక్కని పరిస్థితిని "కణత్తులే కల్లుపోట్టా పలె" (బావిలో 'రాయివేసినట్లు) అని అరవంలో అంటారు.

వివాహాలలో వియ్యాలవారి మధ్య కయ్యాలు ప్రారంభమైతే "వియ్యపురాళ్ల" రాపిడి తప్పదు. చెకుముకిరాళ్ళవలె ఈ వియ్యపురాళ్ల రాపిడివల్ల రవ్వలు రేగి కొంపలు రగులుకోవడం కద్దు. ఆయగ్నికి ఆజ్యాహుతిగా ఆడపడుచుల దెప్పులు తోడైతే మనసులకు నొప్పులున్నా తప్పని సరే. ఈ వియ్యపురాళ్ల విసుర్ల ఫలితంగా వియ్యంకుల హృదయాలకు గట్టిదెబ్బలే తగిలి బాధపెట్టడం కూడా సహజమే. మగువలు మంచప్పుడు మనుమరాళ్లుగావుండి తర్వాత జవరాళ్లయి, క్రమేపీ కర్కశత్వం హెచ్చి వియ్యపురాళ్లుగా తయారై సమయానికి బిగుసుకు పోతారు.

ఆటవిక వ్యక్తిగా జీవించిన ఆదిమ మానవుడు నాగరికత అలవరుచుకోవడం ప్రారంభించినది "రాతియుగం" నుంచే. కాబట్టి మానవజాతి పురోగమనంలో రాయి మొదటి "మైలురాయి" అనవచ్చును. మనం ఇండ్లు కట్టుకోవడానికి ఇటుకరాయి వాడుకుంటాము. వంటయింటికి కడపరాయి పరిస్తేనే కడిగి శుభ్రం చేసుకోవడంలో కష్టం కనిపించదు. సంపన్నుల గృహాలకు చలవరాళ్లు వాడుతారు. మహారాజుల నందనోద్యానవనాల్లో "చంద్రకాంత శిలావితర్దికలు" నిర్మించుకుంటారు. వారి కిరీటాలనిండా నవరత్నాలనబడేరాళ్ళే. వారు తలపాగాలలో ధరించేది తురాయి. త్రాగేదిసారాయి. పెంచేది పావురాయి. ఈ రాజులను గురించే వేమన "రాళ్లునమ్మియున్న రాజాధిరాజులు కూడికెడలి భువిని కూలిచనిరి, రాళ్లు పగులగొట్టి రాతుసపుత్రులు, మాళ్లు నూళ్లు కలిగి మనిరి వేమ" అన్నాడు. క్రమంగా మన రాజుల పరిపాలన క్షీణించి "పరాయి" రాజులు పాలించడం ఏర్పడి, వారు మనమీద పెత్తనాలు చెలాయించడానికిగాను "వైస్రాయి"ని మనమీద పెట్టినారు. ఆ వైస్రాయి పాలనంలో విధించిన పన్నులలో "ఆక్ట్రాయి" డ్యూటీ (*Octvoi duty*) ఒకటి. బెంగాల్ బాబులకు "రాయి" పట్టం వుంది. ఈ బెంగాల్ "రాయి"ని చూస్తే బ్రిటిషు ప్రభుత్వం బెదిరింది.

ఇండ్లల్లో పిండి విసరడానికి తిరగటిరాయి ముఖ్యం. రుబ్బురాయి, పచ్చడిబండ

---

ముఖచిత్రం : ఛాయాదేవి.


రాళ్లు— 2
ఉదయకిరణాలు— 6
విజ్ఞానవీధులు— 9
అపస్వరాలు (సీరియల్)— 13
పంద్రెండు గంటల తరువాత— 18
దెబ్బతిన్న అహం— 20
జీవనసఖి— 25
వనితాలోకం— 30
బాలసాహితి— 35
కథాగేయ సుధానిధి— 36
అల్లరిపిల్లలు— 38
వీర చతుష్టయం— 41
స్కార్లెట్ పింపర్నల్ (సీరియల్) 45
సినిమా— 50

కూడా అంతటి ముఖ్యమైన వస్తువులే. అన్నీ వుండి సన్నికల్లు లేకుంటే చచ్చినంత పని అవుతుంది. దోసె పెనానికి అరవంలో "తోశెకల్లు" అంటారు. గృహిణికి కావలసిన పరికరాలలో "గుండ్రాయి" కూడా ముఖ్యమే. సాటియిల్లాలికి సంతానం కలిగిందని ఓర్వలేని తీసుకొని ఒకతె కడుపు మీద గుండ్రాతితో గుద్దుకొన్నదట. "గుండ్రాతికి కాళ్లువచ్చి గునగున నడిచెన్" అని ఒక సమస్య ఇవ్వడం జరిగింది కవిగారికి. ఆ సమస్యను కవీశ్వరుడు..."కోదండ్రాము పదము సోకిన, గుండ్రాతికి కాళ్లువచ్చి గునగున నడిచెన్" అని పూరించినే కాక "ఇంద్రాప్రాసంబు కవుల కివ్వందగునే" అని సమస్య నిచ్చినవారిని మందలించినాడట. ఇన్ని రాళ్లూ చాలక ప్రతియింట్లోనూ సానరాయికూడా వుంటుంది.

వంటయింట్లో పరికరాలన్నీ రాళ్లయితే వండే భక్షణాలలోనూ "ఉండ్రాళ్లు" అని ఒకటుంది. ఆ ఉండ్రాళ్లకుగాక ప్రతి సాధకంలోనూ ఉప్పురాళ్లు పడకుంటే ఉపయోగం లేదు. ఆ వుప్పులోనూ రాతిఉప్పు (*Rock Salt*) అనేది ఒకరకం. గృహిణికి ముఖ్యంగా కావలసిన ఈ రాళ్లన్నీ ఒక ఎత్తయితే, రాతిచిప్పలు (రాచ్చిప్పలు) ఒక ఎత్తు. పాత్రసామానుల మీద ప్రాణాలు కొట్టుకోవడం అటుంచి, మహిళామణులకు మురిగలమీద మక్కువ ఎక్కువ. సతీమణులు వానిని స్వయంగా తోముకొని స్వయంగా వాడుకొంటారు. మగవారి చేతుల్లో పడి మురిగరాళ్లు దక్కవని వారి అభిప్రాయం. రాతిచిప్పలో పెట్టిన చారు రసనకింపుగా వుంటుందన్నది వారి సిద్ధాంతం. అందులోనూ, సైదాపేట మొద్దు రాతిచిప్పలు మనలో బిరుదులుగా వాడబడేటంతటి పేరు ప్రఖ్యాతులు గడించినవి. ఇంతేగాక, ఇంకా కొన్ని వలగల రాళ్లతో కమ్మలు, ముక్కుపుడకలు కట్టించుకోవడమంటే స్త్రీలకు సరదా. ఆ మోజు ఎంతవరకు వచ్చిదంటే చివరకు రంగూన్ రాళ్లయినా సరే కొందామన్నంతవరకు వచ్చింది. వారికి "నిక్కమైన మంచి నీలమొక్కటి చాలు తళుకు బెళుకు రాలు తట్టెడేల?" అనే వేమన నీతి తెలియదేమో!

మనం తొడుక్కునేది [illegible]. అంగడివీధిలో వెళ్లితే కిరాయి కొట్టువుంటుంది. ఆ కొట్టు ఆసామీ వాడేది వీశె గుండు, అర వీశెగుండు అనబడే తూకం రాళ్లు. పుణ్యక్షేత్రాలకు వెళ్లి తలలు "గుండ్లు" చేసుకొంటాము. ఉద్యోగస్థులకు ముట్టేవి జీతంరాళ్లు. వడ్రంగి వాని పనిముట్లలో ఆకురాయిఒకటి. వెండి బంగారాల నిజాయితీ ఒరపిడిరాయి, లేక గీటురాయి సహాయంతో కనిపెడతారు. సర్కారు వారు పొలాల సరిహద్దులు నిర్ణయించి సర్వేరాళ్లు పాతిస్తారు. రోడ్లు నిర్మాణానికి పనికి వచ్చేవి కంకరరాళ్లు. ఆంగ్ల భాషాజ్ఞాన శూన్యుడైన అసెంబ్లీ సభ్యుడొకడు ఏదో చర్చల సందర్భంలో "అందరి కంకరమీదనే నా కంకర కూడా వేయించండి" అన్నాడట. ఇంతకూ "*I Conour*" అనేమాట అతనిలో ఆ విధంగా సంకరం పొందిందన్నమాట. బొంతరాళ్లతో గోడలు కడతారు. ఆ బొంతరాళ్ల చిల్లర స్వరూపాలే గులకరాళ్లు. కొందరు ఎక్కడ ఏవిషయాన్ని గురించి మాట్లాడినా "పడికట్టు రాళ్ళ" వంటిపదాలు పదేపదే వాడి తమ ఉపన్యాసాలను ఊకదంపుగా పరిణమింపజేస్తారు. ఊరిపెద్దలు గ్రామీణ సమస్యలన్నీ "రచ్చబండ" వద్దనే పరిష్కారం చేస్తారు. చిన్నవాళ్లది "రాళ్లుమింగి జీర్ణం చేసుకునే వయస్సు" అని పెద్దలంటారు. కొండగుర్తులు పెట్టుకొనే కొందరు ప్రయాణాలు చేస్తారు. "రోహిణి ఎండకు రోళ్లు పగులును" అని ఎండ తీవ్రతను అంచనా వేసినారు అబ్జర్వేటరీ సహాయంలేకనే ఆనాటిపెద్దలు. "నీకూ నాకూ కాదంటే రోలెక్కి తలంబ్రాలా?" అనేది ఒక సామెత. "రోట్లో తల దూర్చి రోకటిపోటుకు జంకడమా?" అనేదిన్నీ ఇంకోసామెత. అన్ని ప్రయత్నాలు చేస్తే, ఏదైనాఒకటి ఫలించకపోదా అనే ఆశాభావాన్నే "పదిరాళ్ళు విసిరితే ఒకటైనా తగలక పోతుందా?" అనే మాటల్లో అనుభవజ్ఞులు ఇమిడ్చినారు. చిన్న చిన్న రాళ్ళను కొందరు "కొండపిండెలు" అని చమత్కరించినారు. ఈ సందర్భంలో ఒక చిన్న కథకూడా చెప్పవలసి వస్తుంది. ఇద్దరు వ్యక్తులు గుళ్లోకి వెళ్ళినారు. ఒకడు


# జయంతి ట్యుటోరియల్ కాలేజి

నెం. 48, హారిస్ రోడ్డు, పుదుపేట, మద్రాసు-2.

## జయంతి కాలేజీలో జయం నిశ్చయం

గత సెషన్ అతులిత ఫలితం—

**100 - కి 96** మంది ఉత్తీర్ణులు

ఉన్నత విద్యలో ఉత్తమ శిక్షణ.

ఈ కాలేజీ ప్రొఫెసర్లు—

అనేక సంవత్సరాల అనుభవంతో ఆరితేరిన అధ్యాపకులు. మాటలు వేయునేల?—

ఈ విద్యాపీఠము

## విద్యార్థుల కల్పకంబు-విసరా ఆంధ్రా!

ఈ క్రింది పరీక్షలకు చదివే వారికి సలక్షణమైన శిక్షణ:

(I) I. A. (II) I. A. Sc. (III) B. Sc. (IV) B. A.

సకల యంత్రసాధన రసాయన సంపత్తిగల లాబొరెటరి

స్వగృహాలతో, సాటిగా సర్వ సౌకర్యాలుగల హాస్టల్

1955 సం॥ సెప్టెంబరు పరీక్షలకు

**25-5-55** నుంచి క్లాసులు ప్రారంభం

"తామసించి చేయదగ దెట్టి కార్యంబు"

వెంటనే దరఖాస్తు పంపండి.

రు. 0-4-0 పోస్టు బిళ్లు పంపినవారికి కాలేజీని గూర్చిన సమగ్ర వివరములు గల ప్రాస్పెక్టస్ పంపబడును.

**జయంతి లక్ష్మీనారాయణ, ఎం. ఏ., ప్రిన్సిపాల్.**

# ★ రాళ్లు ★

కూలి వి రా ట్టు ను చూ చి "రాయిరా" అన్నాడు. "కాదు, అది స్వామిరా!" అని మొదటివాడు మందలించినాడు. తర్వాత కొన్నాళ్ళకు వీ రిద్దరూ ఒక స త్రం లో భోజనం చెయ్యడం సంభవించింది. మొదటి వాడికి అన్నంలో రాయి తగిలింది. "ఛీ! రాయిరా!" అని వాడు దాన్ని వు మ్మే సి నాడు. రెండవవాడు, "ఛీ! అది చిన్న స్వామిరా!" అని మొదటివాణ్ణి చెంపదెబ్బ రుచిపించినాడు. శ్రీ నాథమహాకవి కూడా ఈ చిన్నరాళ్ళనుగురించి "చిన్న చిన్న రాళ్ళు చిల్లర దేవుళ్ళు. నాగులేటిరాళ్ళు నాపరాళ్ళు" అని శెలవిచ్చియున్నాడు. కాని వేమనమాత్రం, "రాయి దేము డై న రాసులు మ్రింగదా?" అని, "రాతిబొమ్మ కేల రంగైన వలువలు" అని ప్రశ్న వేసి నాడు. వీరబ్రహ్మంగారున్నూ, "చిల్లర రాళ్లకు మ్రొక్కుచునుంటే చిత్తము చెడు నుర ఒరే, ఒరే! – చిత్తము నందలి చిన్మయ మూర్తిని చూచుచు నుండుట సరే సరే" అని తత్వం చెప్పినారు. మరొక మహాను భావుడు "రాతిలో కప్ప కాహార మాతతముగ నిడెడు దైవంబు మర్త్యులకేలమాను?" అని తిండివిషయంలో తిప్పలు పడవద్దన్నాడు. ఇది గాక,' ఇంకా చాలా సందర్భాలలో వేమన, "రా తి బ స వ ని గ ని రంగుగా మ్రొక్కుచు. బ ను బ బసవని గని గ్రుద్దు చుంద్రు."

అని చేసిన తప్పును చెప్పి చూపినాడు. "సతులగవయ నేల సుతుల బొం ద గ నే ల వెతలు పడగ నేల వెఱ్ఱివగుచు, నే ల మీ ది రాయి నెత్తికెత్తినయట్లు" అని వేదాంతం బోధించినాడు. "చెప్పులోనిరాయి చెవులోనిజోరీగ కంటిలోని నలుసు కాలిముల్లు ఇంటిలోనిపోరు ఇంతింతగాదయా" అని మనకుండే ఈతిబాధలను పేర్కొన్నాడు.

ఇదే విధంగా తను చెప్పే నీతులకు దృష్టాంతాలుగా రాళ్లనే వాడడంవల్ల ఆయన వాక్కులు శిలాక్షరాలై నేటికీ చెక్కు చెదరకుండా నిలిచివుండి మామూలు శిల్పానికేగాక కవితా శిల్పంలోకూడా రాళ్ళతో పనివుందని తెలుస్తుంది. సాహిత్యపు విలువలుకూడా రాళ్లదృష్ట్యానే విమర్శకులు నిర్ణయిస్తారు. కఠిన పదభూయిష్ఠమైన రచనను "చిట్టెంరాయిలాగా" వుందని, "గులకరాళ్లమీద బండి నడిచినట్లు" కట కటలాడుతూందని వారు విమర్శిస్తారు.

కాలగర్భంలో క లి సి పో యి న మన ప్రాచీన నాగరికతనుగురించి నేడు కొంతకు కొంతైనా తెలుసుకోకలగడం ఆ నా టి శిల్పాలు, శిలాశాసనాలు, శిథిలాలయాలు అక్కడక్కడా కనిపించడంమూలంగానే. *Great men will see tongues in trees, books in running brooks, sermons in stones and good in everything*" అని షేక్స్పియరు మహాకవిఅన్నాడు. అటువంటి కవితాదృష్టితో హంపీ శిథిలాలను వీక్షించిన కవీశ్వరుడు, "శి ల లు ద్ర విం చి యేడ్చినవి" అంటే అది అక్షరాలా నిజమనే నమ్మవలసివస్తుంది.


సంగీతపరంగా చూస్తేకూడా రాళ్లకు స్థానం కద్దు. రాళ్ళు కరిగేటట్లు, మ్రోళ్లు చిగిరించేటట్లు పాడితేనే సంగీతం. "జంత్రగాత్రముల రాల్గరగించు విమలగాంధర్వంబు విద్యమాకు" అని పెద్దన తననాటి సంగీత విద్యాకౌశలాన్ని గూర్చి గొప్పగా చెప్పుకున్నాడు. ఆంజనేయుల వారొకసారి తన "విమల గాంధర్వ విద్య"తో "రాల్గరగించి" చూపి నారద మహర్షికి గర్వ భంగం చేసిన వృత్తాంతం అందరికీ తెలిసినదే. మొ ద లు పెట్టినప్పటినుంచి ఒకేరీతిగా విధీ విరామం లేక సాగిపోయే ఒకరకం స్త్రీ ల పా ట కు "రోకటిబండపాట" అ ని పే రు. అసలు రోకటిబండ అనేది ఒక క్రిమి శేషం. తిరుగలి రాయి అనేదికూడా ఒకటుంది. "దానిని యింటికి పోనేల రా యి తో కి కడనేల – ఉల్లిపాయ, ఓమం తెచ్చి ఉడకపెట్టే కట్టనేల, దక్కాసైన పెండ్లికొడుకుకు కుక్కు ముంగళం" అనే ఎ గ తా ళి పా ట స్త్రీలు పెండ్లిలో పాడతారు. "కొండమీది రాయి జారి కొక్కురాయి కాలు వి రి గె. దానికేం ఉందు!" అనే పిల్లలపాటలోకూడా రాయి దొర్లింది!

శిలాజిత్ భస్మం, రాతినార (కేన్సర్) అని వైద్యశాస్త్రంలోనూ రాతిపేరు వినవస్తాయి. ఇంతెందుకు ఘనవైద్యులుకొందరు కొన్ని మందుల్లో "పాషాణం" కూడా వాడుతారు. పటికానికి *Alum stone* అంటారు. సున్నంలో రాతిసున్నం ఒ క ర క ం. ఆ సున్నపురాతికే *Lime stone* అని పేరు.

తక్షశిల, ఓరుగల్లు (ఏకశిలానగరం లేక ఒంటిమిట్ట), రాళ్లకుప్పం, కొండాపురం, కొండపల్లి చంద్రగిరి నీలగిరి, కనిగిరి, తిరుమలగిరి రాళ్ల పేర్లమీదుగా ఊళ్లు కూడా వున్నవి. "గుండ్లకమ్మ" అనే పే రి ట న ది వుంది. పాటిబండ, రాళ్లపల్లి అనే ఇంటి పేర్లు కలవు. కొండయ్య, కొండారెడ్డి, వేదగిరి, తిరుమలరావు, శేషాద్రిశర్మ, బండరాముడు, గుండురావు అనే నా మ ధే యా లున్నూ మనలో చాలామందికి కనిపిస్తవి.

మనంకోపంవస్తే ఒకర్ని ఒకరు బండబూతులు తిట్టుకుంటాము. అందువల్ల మన తత్వంలో జీర్ణించివుండే బండతనం బయట ప డు తు ం ది. అందుకే పెద్దలు మన గుణగణాలు రాళ్లదృష్ట్యానే విమర్శించినారు. తత్కారణంగా మనలో "బండవెధవలు" మొదలుకొని "బంగారు కొండలు" దాకా రకాలవారి తత్వాలుగల మనుష్యులు తారసిల్లుతారు. కాబట్టి అందరూ బ్రతుకు లు బాగు చేసుకొని ఆత్మోన్నతి పొందడం అవశ్యం. అట్లా ఆత్మోన్నతిపొంది, సంస్కృతీ శిఖరాలను అంగుకొని, ఆదర్శప్రాయంగా వున్నవారినే అందరూ "రాళ్ళపల్లెలోన రాళ్లెన్ని పుట్టెనో, రాళ్లలోన వజ్రాలు పుట్టె– వజ్రాలలోన వలపెట్లుపుట్టెనో, కీర్తనీయ చరిత! కృష్ణశర్మ!" అని కీర్తిస్తారు. "ఎవరా కృష్ణశర్మ? ఏమాకథ?" అంటారేమో! వారే, రాళ్లపల్లి అనంత కృష్ణశర్మగారు— ★


ఉచిత బహుమానం!



నం. 501 తలనూనె వుపయోగించువారి జుట్టు విరివిగా పొడుగుగా అందముగా నున్నదనలె యుండును.
ఒకసీసా రు. 2-8-0 3 సీసాలు రు. 6-8-0
ఒక్కొక్క బాటిలు కొనువారికి 15 సం॥ గ్యారంటితో పనిచేయు రిస్టు వాచి, ఒక కొత్త బంగారు వుంగరం బహుమానం యివ్వబడును.
3 సీసాలు ఒక్కసారి కొన్నవారికి 4 రిస్టు వాచీలు, 4 వుంగరములు బహుమానం.
ఇందులో ఏది నచ్చకపోయినా ధర తిరిగి యిచ్చి వేయబడును.

Saniyasi Ayurvedic Pharmacy,
(A. P. M.) Lal Kuan, Delhi.



అకాల నెరుపు, బట్టతను ఆపుటకు
కాష్మీర్-కుసుమం
మీ ఇష్టమైన నూనెలో నానవ్వండి
యునైటెడ్ కేసరెల్, బందరు వీధి, మద్రాసు-1. విజయవాడ.
చర్మ ఉపద్రవములకు, అపాయములకు
అత్యున్నతమైన సుగంధ ములాము
సాండలక్స
గజ్జి, పుండ్లు, కాలులు మొటిమలు



శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ. 1-0-0
ఆంధ్రగ్రంథమాల,
మదరాసు-1